ఓం శ్రీ సాయిరాం

# శ్రీసాయి సుదర్శనగీత

## సృష్టి పటలం

ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

### షష్ఠ అధ్యాయము — ఆత్మ సంయమ యోగము

(1) (28-09; ముప్పైవ రోజు)

| | |
|---|---|
| 1. | నానా రూపములు నేనెత్తి ఉన్నాను - నా నామము ఎన్నంగ నీ వెంతటి వాడవు....! |
| 2. | భగవద్రూపుండ నాకేటి మతము నానా వర్ణుండ.. నాకేది వర్ణము...<br>నామవాచకుండ సర్వ స్వరూపుండ నివేటి భక్తుడవు నన్నరయలేవు....! |
| 3. | గురువులకు గురువునై దత్తుండనై నేను - దయతోడ భక్తులకు దారి చూపాను<br>శ్రీపాద వల్లభుడనై శ్రీ పదాలు చూపాను - మాణిక్య ప్రభువునై మనసునే దోచాను....! |
| 4. | నరసింహసరస్వతినై ఓంకార నాదాన - శ్రీంకార వాదాల ఘీంకరించాను<br>సాయినాథుండనై భక్తుల సరిదిద్దాను - పంచావతారములు నావి మంచిగా చూడు....! |
| 5. | వాదోపవాదములు వ్యర్థముగా చేయకుము - నన్నరయ లేవే నీవేమి భక్తుడవు....! |
| 6. | చెట్టులో, పుట్టలో, అడవిలో, అవనిలో, కడలిలో, పుడమిలో, నే కలసి యున్నాను<br>సంగీతమై నేను పలికింతునోయి - వేదాలలో నేను కనిపింతునోయి....! |
| 7. | కాంచలేకున్నావు కాంక్ష కన్నులతో - వాంఛలు వీడి నను వాంఛింతు వేమి<br>ఆత్మ సాక్షాత్కారమిచ్చి అలరింతు నయ్యా - ఏడేడు బంధాల సంబంధమోయి...! |
| 8. | మాయ తెరలను నీవు వీడలేకున్నావు - నా మంచి బోధనలు విని వదులుతున్నావు<br>కాయంబుపై నింత మమతేలనయ్యా - కట్టెకుడుపను కష్టపడుతున్నావు....! |
| 9. | మూన్నాళ్ళ ముచ్చటగా ముగిసేటి బ్రతుకున - కన్నీళ్ల కష్టాలు కలహాలు లేములు కక్షలు కాంక్షలు<br>నిద్రతో ముద్రతో మూడు భాగాలు ముగియంగ - నను తలచుట ఎప్పుడు? నీవేమి భక్తుండవో...? |
| 10. | కాలమూ ఆగదు కాలుడా వచ్చెను - కన్నీళ్లు కార్చినా నా కాళ్ళ నంటినా<br>నీ రాత మారునా బ్రతుకు మునగంగ - నీ రాత మార్చను నీ చేత దీర్చను....! |
| 11. | ఎంత చెప్పినా వినవు - తండ్రి హృదయము చేత, బుద్ధి కర్మానుసారిణే<br>నను చేరలేక నను దూఋతున్నావు భగవంతుడైనాను భంగపడుతున్నాను....! |

| | |
|---|---|
| 12. | మూరెడు బట్టను కట్టంగ చాలదా - మూడు మూరల చోటు నిను పెట్టంగ చాలదా<br>ధర్మంబు వీడి కర్మంబు దూరి - కష్టాల నిష్టాలు నీవు తెచ్చుకున్నావు ....! |
| 13. | కన్నీట మునిగావు నను కాంచలేకున్నావు - కలి ధర్మమేమో అది నీ కర్మమెమో....! |
| 14. | పాలింతు ప్రభువునై — లాలింతు తల్లినై బెదిరింతు తండ్రినై<br>సఖునిగా చెప్పితి — నీ మూట నాకొద్దు నామాట విను చాలు....! |
| 15. | సాయి గీతను చెప్పితి నీ సౌఖ్యంబు కోరి - వినటం నీ దర్మము వినకుంటే అది నీ ఖర్మ....! |
| 16. | అహో భక్త నీ సంసార సాగరంబులో - కష్టాల కెరటాలు కడలి నీది<br>నా పావన పాదముల చేర అలసిపోతివో - ఇదే స్వాగతం ఇదే శాంతి సౌఖ్యాల దారి....! |

(2) (29-09; ముప్పైఒకటవ రోజు)

| | |
|---|---|
| 17. | ఇవ్వని దానికై ఏడ్తువు ఇచ్చినను తృప్తి లేదు ఇచ్చితి మంచి జన్మను<br>ఎత్తిన నూరు జన్మలకున్ నీ సుకృతమెమో ఒక పరి కనుమా....! |
| 18. | నీ నరజన్మను అరయలేక - ఆశలకు పోయి అసంతృప్తుడవుదువే<br>నారాయణుని పదము చేరవే - నీ ప్రాకృతమేమో ఒప్పదే ! |
| 19. | నీకు కాళ్ళిస్తి, యోచించ మనసిస్తి, మంచిగా బతుకిస్తి.. మలచుకో మాధవుని నీవైపు....! |
| 20. | మంచి మనిషినందు మాధవుని కను - మంచియోచన ఏమో ఇది ఎంచి చూడు<br>ఇన్ని ఇచ్చిన నాకు ఇంత కృతజ్ఞత లేక - ఇవ్వలేరనుచు ఏడ్తువే నీవు శిశువువో పశువువో....! |
| 21. | నీకన్న పశు జన్మ పదిరెట్లు మిన్న గడ్డి పెట్టిన గాని, బుద్ధిచెప్పిన గాని అన్నిటికి తలవూపి తలపునే<br>మనమంచి, అలసి సొలసినా కంటి నీరుడికినా - కష్టించి పనిచేసి మన ఋణము తీర్చు....! |
| 22. | పశువు కన్నా నీకు యోచించ తెలివుంది - ఆ గడ్డి ధాన్యమే నీవు తిన నేర్చినను<br>ఘోరాతి ఘోరాల అతి ఘోర కృత్యములు - నవ్వుతూ చేయ వెనుకాడవే నీదేటి నరజన్మ....! |
| 23. | కొట్టినా తిట్టినా పాలిచ్చు పశువు - పెట్టినా నెట్టినా పాటుపడు శ్రమతో<br>నీదేటి నరజన్మ...? ఎంతిచ్చినను నీకు సంతృప్తి లేదు....! |
| 24. | కనులు నీకిచ్చినది మంచి కాంక్షింతువని - చెవులు మీకిచ్చింది చెడు విందువని కాదు<br>నోరు నీకిచ్చింది పరుల తిట్టగ కాదు - కాయంబు ఇచ్చింది కష్టించి పనిచేయ....! |
| 25. | ఇన్ని సవ్యముగ నివ్వంగ నన్ను సన్నుతించగ - నీవు సంతృప్తిపడక అతి ఘోరకృత్యాల ఏల చేసెదవు?<br>పాపాగ్ని కీలల పడిపోదువేమో - నాకొక అనుమానమన్నా నీవు శిశువువా.... పశువువా? |
| 26. | శిశువు నీవైతే లాలించి చెప్పుదు - పశువే అయితే పది కొట్టంగ వినదా<br>ఇన్నివిధముల చెప్పి నొచ్చెరా నా మనసు - నచ్చెరా నీకైన నా నాలుగు మాటలు అన్నా....! |

| | |
|---|---|
| 27. | పరితాపమొచ్చినా, పరితాపమే లేదు — పరిణతి చెందినా పశువువా కాదు<br>శిశువుకాదు రోధించి బాధించ — వాదించ బోకయ్యా ఇంక వేధించ బోను....! |
| 28. | ఆ గాట కట్టిన అజ్ఞానపశువువై - అల్లాడు, నీ రాత నీదే నీ చేత నీదే....! |
| 29. | నవ్వించు నలుగురిని బ్రతుకు నాలుగు నాళ్ళ - పండించు బ్రతుకులు పండితోత్తముడవై....! |
| 30. | దీపించు నీ పదము దివ్యపదమున వెలుగు - వెలుగులో ఉన్నావా చీకటిని చిమ్మేయి<br>విజ్ఞాన దీపమై అజ్ఞానము అణగేయి - చెప్పింది విందువా చిమ్మచీకటి కడిగేయి....! |
| 31. | నీ చేత ఉన్నది నలుగురికి పెట్టు  నా చేత నీవున్నా నీ చేత మంచి చేయించకున్నాను నీ నుదుటి రాతేమో అది<br>బ్రహ్మ గీతేమో మది కలత చెందాను అయినా మమత వదలకున్నాను<br>దరిచేర రావేరా శిశువువో పశువువో.... ? |
| 32. | ఉంగా, ఉంగా, అని నీ ఉగ్గుల నాడే ఊరించి నా మది పూరించిన మురళివై రవళించే కదరా<br>గున, గున, నడవంగ ఘనఘన నామది ఘనానందమై బేరా నా బిడ్డయంచు ఆనందించితి....! |
| 33. | చిటి, పొటి పలుకుల, చిన, చిన నడకల, చిరుత ప్రాయపు నినుగని<br>అహో నా బిడ్డయంచు విర్రవీగితిని - ఇందుకా ఇది చూచుటకా....! |
| 34. | వెర్రి వెధవలై ఎడపెడ పోట్లాడుతున్ ఎవడా దేముడంచు లేడెందు, రాడు, మరిలేడు, మదిలేడు<br>అని నీ పిచ్చి కూతలు నా చెవులకున్ కాకి కూతలై కలవర పెట్టె, ఇందుకా ఇది చూచుటకా....! |
| 35. | బేరా కాకికి కాకిగాక కోకిల కూతలు ఏల వచ్చునే !<br>వాంఛా లోలుడైన నరునికి నారాయణుడు పుట్టనేర్చునే....! |
| 36. | సర్వము తెంచుకొని సన్యాసినైనను - మమతా బంధములు వదలలేని విశ్వ సంసారి నైతిని<br>ఇది యంతటి దిగులుపాటో - వివరించి చెప్పదమంటే ఎవరు లేరైరి....! |
| 37. | పిడికెడు గింజలు చూసి పెట్టంగ లేవా నీ వేటి పిసినారివి..ఓ పిరికివాడా నీ దిన భక్ష్యములు నేనిచ్చి, పోషించ<br>నీవిల నుందువా..ఏ ఊరపందివో, ఏ సందు, ఏ గొంది, ఏది నీ చిరునామ... ?<br>నీ వెక్కడ ఉందువో చెప్పిచూడు ! ఇంతకు నీవు శిశువువా పశువువా? |
| 38. | భగవంతుని దయ నీకు కొండంత ఉండగ పరులకు పెట్ట ఏడ్చేటి ఓ పిరికి సన్యాసి,<br>పెట్టినా తరగదు మనసుంచినా ఒరగదు,  మంచినే నింపుకో మమతలను పెంచుకో<br>మానవుడిగా నీకు బ్రతుకిచ్చినందులకే భంగపడి చెబుతున్నా....! |
| 39. | మంచి నడతల నడు..ప్రతి అడుగు నన్నడుగు అవని దాటింతు<br>నవసిద్దులు నా చేతిలో నున్నవి ..నీ చేత మాన్పింప, నీ రాత మార్పింప, నా చేత కాదా....! |
| 40. | చెప్పిచూచితిని కాని, చెవి మెలేయనా..నీ పదము నాదైన నీ బ్రతుకు నాదైన ..<br>సర్వము నాదైన ఇది సద్గురుని బోధన....! |

| | |
|---|---|
| | |
| 41. | సుఖ దుఃఖములు చీకటి వెలుగులై - దోబూచులాడ కష్టములు కలకాలంబు నుండబోవు<br>చిమ్మచీకటి చీల్చి కమ్మని వెలుగొచ్చు - కాలమ్ము వచ్చు కాస్తంత ఓపికుంటే....! |
| 42. | కష్ట సుఖములు కావడి కుండలు చీకటిని కన కలతల నేటికి, ముందొచ్చు వెన్నెలన ఆనందింతువే<br>దూరకు చీకటి.. వెలుగు కన నువ్వేల్కూరకు.. చీకటి, వెలుగుల నొకటిగ గను..<br>ఓపిక ఉంటే స్థితప్రజ్ఞుడవై నిలు ధీరత కలుగున్....! |
| 43. | బ్రతుకున భాగ్యము కలిగెనేని ఇది నీ ప్రాజ్ఞత ననుచు డప్పులు కొట్టంగ నేర్తువే, బాధలు కలుగ నంతలో<br>దూరుదువు  భగవంతుని..కాలమున పడి నోరుకొట్టి ఓరిమి లేక ఏడ్తువు.. బెరౌర ఈ పగిది పొంగక కుంగక<br>ఏల వత్తువు నా పదములు పొందగన్....! |
| 44. | కాలము దూరెదవేమి నీ కర్మల కర్తవు నీవు కావే..? కాలంబేమి చేయును?<br>నీ దుష్కర్మల తప్పించుటకై నే నవతరించి యుంటినే కదా....! |
| 45. | ఏటికి పదిమారులు పాటికి, మాటికి, మాటి, మాటికి చెప్పించు కొనక<br>చెప్పుము చేత కాదని నే పలికిన పల్కులు నీకు విషసూక్తులుగా తోచినవా....! |
| 46. | కష్టము కలిగెనేని రాముడా, పాప కర్ముడా అనుచు ఎలుగెత్తి ఏడ్చెదవేల<br>భగవంతుడు ఎప్పుడు మంచిని మించి - ఎల్ల వేళల చల్లంగ చూచు దేముడే సుమా....! |
| 47. | అరయంగలేక — ఆ భగవంతుని ఆ అరుపు లేటికి<br>ఈ పాటికి ఏ నాటికిన్ — నీ నోట అరిగిన పాటై వచ్చేనే....! |
| 48. | నీ కర్మము తప్ప నీ కెవరు కీడు చేయగ లేరు..కమలాకాంతుని పదమును తప్ప కనరాదు ఏ తావునన్<br>తరచి, తరచి చూచినన్ నీకై మేలు ..ఇది తెలిసి తరింతువేని తరలింతు నిను వైతరణినుండి....! |

(3) (30-09; ముప్పైరెండవ రోజు)

| | |
|---|---|
| 49. | ఏది ఏనాటికి, ఎప్పుడు, ఎక్కడ, ఏమి ఇచ్చునో ఎవరికీ ఏదెంత ప్రాప్తమో అంతంత ఇచ్చు ఆ భగవంతుడు<br>ఏనాడైనన్ చల్లని తల్లైన కరుణామయి సాయి నీవెన్ని తప్పులు చేసినను కను సన్నల గాంచి క్షమించ నేర్తునే..! |
| 50. | ఏ కీడు ఏనాడు చేయంగ నోర్తువే అది నే నేర్చుకున్న ధరణిని నీ ఉండ నేర్తువే....! |
| 51. | ముజ్జగముల నియంతైన జగదీశుడు నీ మేలున చేసిన తప్పులైతోచెనా నీకు....! |
| 52. | భవబంధములు బాపగా మీ చేత కనిపించని పాశముల్<br>ముక్కలు సేయంగ కీలుబొమ్మలుగా చేసి ఆడించిన ఆటలెల్ల నీ మంచి పాటుకై....! |
| 53. | జరిగినది తెలిసినదైన జరగబోవు మంచిని గాంచగలేని<br>నా ముద్దుల తనయా ! బుద్ధావతార సుద్దులు చెప్పించు కొనగా బుద్ధిలేదా....! |

| | |
|---|---|
| 54. | నీమంచి కోరి తండ్రి, కించిత్ దండించదే..రక్షించుట ఎరిగిన జగన్నాథుడు నీతప్పులశిక్షింప దండనార్హుడు కాడే |
| 55. | మర్కటమైన మానవా వెనుకటి బుద్దేల మరపునకు రాదు - వెనుక ముందు తెలిసీ, తెలియక<br>చేసిన కర్మములు చేయునే నీకు కీడు అంతకు తప్ప నీ చెరపున కెవ్వరు కారకులు కాదు<br>కాలమున్ దూరకు నీ బ్రతుకు భారంబు చేయంగ బోకు....! |
| 56. | గడియ గడియకు ప్రతి అర గడియకు నీ పాపముల్ కరిగించి కల్మషము వదిలింప<br>సాయి పరమేశుడే కల్పించెను ఘటనలు నీ కైవల్య పదము నీవు కల్పించు సంఘటనలే....! |
| 57. | కాదే ఇందు దోషములు, దేముడు చేసెననుచు ఆరోపింతువే..అధమాధమ మానవ.. ఆలోచించుము ఒకింత.! |
| 58. | కోరి నిను కష్టములు పెట్టెద ననుచు వాపోయెదవేల, పుత్తడి యైనను పుటమున పెట్టక<br>పుడమిని మెఱయునా కర్మలు చేయని నరజన్మ ఏమి నలుసుకైనా లేదే....! |
| 59. | సమ్మెట దెబ్బకు లోహమును వంచి ఇచ్ఛకు వచ్చిన రీతుల మలచినటుల మీ పాపపు కర్మలు దీర్చగ ఘటించిన<br>సంఘటనలు ఘటనాఘటన సమర్థుడు ఏర్పరిచిన తరుణోపాయాలు....! |
| 60. | మీపై కినిసి కష్టపెట్టుదునా మిము..కన్నీరేల బిడ్డా.... కనుము కమలాక్షున్....! |
| 61. | అర్పించు ఆ ఆది దేవుని బ్రతుకు సరిదిద్దగా నియంత భగవంతుడే సుమా<br>కొక్కెర బుద్ధి మాని నా పక్కకు రండు ఈ సాయి పరమేశుడే చేర్చున్ పరమపదమున్....! |
| 62. | రాముండు పుట్టి నింగిని, చంద్రుడిని పట్టి భువిన రామచంద్రుడై నిలిచె<br>మానవుడై పుట్టి, మాధవాంశను మరిచి, మర్కటమై మెలసి ముగిసిపోకుమా ఓ మానవా....! |
| 63. | కృష్ణుండై నిలచి మీ నడుమ చిటిపోటి అల్లరి మాటల పోటిపోటి నడకల గొల్లల ఇళ్లన్<br>నవనీతచోరుడై వెలసి మురళి పూరించి, ప్రేమమయ అమృత ధారలు జగతిని పంచితి<br>నీలో మంచిని రగిలించెద కాదే - ఆ చిన్ని దొంగే, కృష్ణ పరమాత్ముడే ఈ సాయినాథుడే సుమా....! |
| 64. | వెన్నలు తిన్నాను కన్నా కరిగే నా మది - మీ దీనారావముల పిలుపులతో పిల్లనగ్రోవి మృదు మధురనాద<br>స్రవంతి తరగలై పిల్ల తెమ్మెరలై మీ పిలుపునకు స్పందించి సరసన నిలచిన కారణము అరయంగలేవా! |
| 65. | ఆనాడు వెన్నలు తిన్నాను గనుక కరిగితి - మీ గాథావళుల మానవుడవై మరి యెత్తిన జన్మను మరచి<br>చేసెదవేల మదోన్మత్తుడవై నీవు చేసిన - పాపాగ్ని కీలల ఆహుతులైరి ఎందరెందరో....! |
| 66. | నరుడవు కాదని చెప్పితి నీ కీపాటి నరుడని మరచి నరరూప రాక్షసుడవై ప్రవర్తించకుమా....! |
| 67. | నే చెప్పెద, ఎంతైనా చెప్పెద వినుటకు, నీవున్న విశ్వాంతరంబే వినుతించును గాదే ..నా వేదములు వేద<br>వేదోక్తమైన వేదాంగములు, విశ్వాంతరము నిండి వినిపింతును..చెట్టై, పుట్టై, పక్షై, సర్వప్రాణుల అంతర్యామినై,<br>మది మదిని మెఱయు..నంతర్వాణినై - పలకనా ఈ పూట ఓ బంగారు మాట....! |
| 68. | ప్రతినోట ప్రతిపూట ప్రతిక్షణమును ప్రకృతి నిండి నీ నుండి పలికింతు పలికింతు వినుపింప వినదించు<br>స్పందించు స్పందించు శ్రుతిమాత్ర సాయి స్మృతిమాత్ర సందోహ వీణాతంత్రులై....! |

| | |
|---|---|
| 69. | సాయిగీత ఇది విధిరాత నెదిరించ సప్తస్వరములై సరిగమలు పదనిసల భక్త సమూహంబుల<br>సంపూర్ణ పురుషార్థాహుతుల చేయ పిలిపిస్తి పలికిస్తి దివినుండి భువికి<br>దేవతా బృందాలు దిగివచ్చు నీ దరికి పరిగెత్తి అందుకో ఇలవేల్పుల చేయు అమృతము ఇదికాదు....! |
| 70. | వేల్పులకు వేల్పు, తా బ్రహ్మాండ నాయకుడు — సృష్టి, స్థితి, లయ కర్త.. పర బ్రహ్మ స్వరూపుడు<br>ప్రతి అడుగు నర్తించి భక్తులను రక్షించి పరమపదమును చూప..సమకట్టిన జమకట్టిన మీకు దారిచూపే<br>బ్రహ్మాండ నాయక, దివ్యజ్యోతి స్వరూపులై ఇంటింటా వెలుగులై దీపించు దీపికలై<br>ఆ బ్రహ్మాండ జ్యోతి చేరి లయించెడి సాయి గీతామృతము ఇది....! |
| 71. | పానంబు చేయగ అఖండ జ్యోతిలో ఏకమై బ్రహ్మాండ దీపమై నిశ్చల సమాధిని ప్రశాంతతన్<br>ఆదినారాయణుని నందగలవు సాయిగీత ఇచ్చు అవకాశమిదియే....! |
| 72. | ఏ జ్యోతి వెలగంగ నీ జ్యోతి నిలువంగ చేరేటి బ్రహ్మాండ మంతటను వెలుగిచ్చు బ్రహ్మాండ దీపము చేరి<br>లయింప నేర్తురే మరుజన్మ లేల ఇది సాయిగీత విని తరించ ఇది చివరి మాట....! |
| 73. | నీ వ్యధల తీర్చేటి, నీ విధుల చూపేటి సాయినాథుని చేరు సమమైన గీత<br>రాసేను ఎంతైన నాకేమి కాదు నా ఊపందుకో రాయింతు నీ చేత...! |
| 74. | రాసేటి కాలమేల కాయితంబేల నుదుటిపై రాసేటి నాకిదో లెక్కా<br>అంబరమున రాతు అంభోధిని దాటి అవనంత నే రాతు అందుకో నా ఊపు<br>అవలోకించ నేను ఇంతై, అంతై, వింతై, సృష్టంతై వినిపింతు నినదింతు రాయింతు గేయింతు....! |
| 75. | ఆకాశమంతా నాచేత తెల్ల కాయితమై .. అమృత ధారలే నా కలములో సీరాలు....<br>సీరాలు నాకేల పేనాలు నాకేల ..నీ ప్రాణాలు నడిపించు నాథుడను కానా...! |
| 76. | అణువణువు రచియింతు ప్రకృతే నా రచన .. ప్రకృతి రచించిన విశ్వ రచయితను నేను<br>విని అందుకో ఊపు రాయింతు గేయింతు ..పలికింతు విశ్వ పదములవైపు నిను....! |
| 77. | సాయి గీత జవదాట వేని మరుజన్మ ఉండదు జగజ్జ్యోతులై<br>జగము జగములో వెలిగించు జగన్నాయక శ్రీసాయినాథుండను జేరు....! |
| 78. | పఠించిన చాలు పదియునొక్క సార్లు - పాపములు వదిలి కదులు పరమపదమునకు<br>ఇది సాయి మాట ఇది సాయి గీత - పఠించుడి పలుకుడి పరమేశుని చేరుడి....! |
| 79. | పలుకు పలుకునా సాయి ఇంటింటి సాయి..ఇష్ట దైవము సాయి అణువంత సాయి<br>ప్రేమైక సాయి, సత్యసాయి, నిత్యసాయి..ఇది సాయి యుగము, ఇది సాయి జగము, ఇది సాయి పదము...! |
| 80. | దివ్య దీపములై సాయి రూపములై నడుతురని నా ఆశ - నడకేల నడకేల ఉప్పొంగు సముద్రమై<br>ఆకాశమంటు అంభోధియై పొంగు ఉప్పొంగు - ఇది చివరి మాట ఇది సాయి గీత |

(4) (01-10; ముప్పైమూడవ రోజు)

| | |
|---|---|
| 81. | శ్రీకారమున సిరులు ఓంకారమున శుభములు సర్వ ప్రాణులును, లోకములు సుఖినో భవంతు....! |
| 82. | పెట్టిన వానికి పుట్టెడిదే సాక్షి చిటికెడు పెట్టి పుట్ల పుట్ల ఆశించ వచ్చునే<br>నీ దరిన ఏది ఉన్నదో అదిన్ నీవు చేసిన ధర్మ కర్మ ఫలమును పట్టే....! |
| 83. | నీకు కానిదేదో కలిగి యుండదు..కలగక లేదనుచు కంటికి, మింటికి, ఏకధారగా<br>ఏడ్చిన వత్తునా నీ కర్మ ఫలములు ..కరగగ కలతల ఏల పడెదవో....! |
| 84. | కథల, పురాణముల, వేదాంగముల పుణ్యములన్ అడుగడుగున అడగ కున్నను ధర్మములన్<br>నీతి శాస్త్రముల్ చెప్పితి నెన్నో మదినడుగున్ వినిపింపుము శ్రీ కాంతుని పలుకులు....! |
| 85. | నీ దరిన ఏది ఉన్నదో ఒసగెన్ విధాత నీ అర్హత బట్టి<br>నీ దరిన లేని దేదో ఏడ్చినన్ విధి కెదురీదినన్ అంటంబోదు అరచేతులకైన....! |
| 86. | కంటతడి మానవు కర్మ ఫలములు కను నీ నీ గత జన్మల పెట్టి పుట్టంగ నేడు పుట్టున్ భువిని పుట్టగతులు<br>కోరిన కోరికల కెల్ల పుడమి నంతంబున్నదే ఆలోచించుము ఒకపరి అర్థుండవో ..? కావో....? |
| 87. | యోచింప నీకేల — అది నా పని అనుకుంటివో.. యాచించుటకే కదా పుట్టితివి భువిని<br>భువినిచ్చిన దివినిచ్చిన — దిగమింగెదవు ఆశల కంతంబున్నదా — ఆలోచింపుమా....! |
| 88. | దిన, దిన గండము బ్రతుకున దిగమింగెడు దినము లెన్నో గడచెను నీకున్<br>గాఢనిద్రలను భోగ వాంఛలను కానవు ముందున్న దుఃఖాంభోదిన్....! |
| 89. | మునుగ దినములు దగ్గరాయ కదా..మూఢమతివై ఉన్నది చాలదందువే<br>ఏడ్చి ఏడ్చి దుఃఖాంభోదిని దగ్ధమయ్యే నీ ప్రపంచం..పరమ పురుషుని పాదము పట్టుటెన్నడు....! |
| 90. | తల్లితండ్రులు ఉన్న ఏడ్పువు, కలిమి ఉన్న ఏడ్తువు కలిమిడి లేదని ఏడ్తువు, నలుగురు తిన్న ఏడ్తువు,<br>కన సంతానం ఉన్న ఏడ్తువు లేకున్న లేదని ఏడ్తువు, ఉండి తినగ ఏడ్తువు తినగ కూడబెట్టలేదని ఏడ్తువు<br>లోకులు బాగుపడ ఏడ్తువు, నీకు లేదని ఏడ్తువు, భువిన పుట్ట ఏడ్తువు తుది గిట్ట ఏడ్తువు....! |
| 91. | అవనంత దుఃఖాంభోధియె నీవు మునుగుటయే గాక ఎందుకురా<br>లోకుల ముంచుటకు ఏడ్తువు కన్నా ! అంతంబున్నదా నీ ఏడుపులకు నెపుడైనా....! |
| 92. | ఉన్నది ఊరికే తిని నీకున్నది చేతులారంగ పెట్టక<br>నీ ఏడుపు మధ్య ఆగునని ఆలోచన ఏడుపుల అంతరాయంబాయెనా....! |
| 93. | ఏడ్చినను ఏడ్చెదవు కాక నాకేటికి పో పూట పూటకు పురుషోత్తముని ఈ రీతిన ఏల ఏడ్పించేద వనుచ<br>తిట్టిన నీ తిట్లు నాకెట్లు వినిపింప తిక్కనాకు పట్ట తక్కిన వారిని ఏ రీతిగ బ్రోవ నేర్తున్....! |
| 94. | మక్కెలు విరగదన్నెద నీ తిక్క రోగము కుదిరింతు నెప్పుడో కూరిమి చెప్పను కనులు తెరచి చూడు....! |

| | |
|---|---|
| 95. | ధరణి తనువిచ్చినది కల్పతరువై నీడిచ్చన్ నీ నీడన నిలచిన వారికి కూరిమి కూడిచ్చన్<br>అన్నార్తుల ఆదరింప బాధితుల ఓదార్చ ఆప్తబంధువై నిలవ ఆ భగవంతుడిచ్చు సిరులు....! |
| 96. | చెప్పించు కొన బ్రతుకున చెల్లును నీకు చెట్టైన గొప్పం త్రవ్వి ఏపార ఎరువును వేయ నీతుల నీరెడ పదిమంది<br>బ్రతికించు ఫలము నిచ్చున్, తనువిచ్చు, గూడిచ్చు, నీడిచ్చు, దహింపగా సహించు, బొగ్గులిచ్చు.. ఆ బొగ్గును<br>కాల్చగ బూడిదవై మిగల..అది చెప్పు తత్త్వంబేదో సత్వరము గాంచు నీవు జ్ఞానివి కావో....! |
| 97. | సర్వం భగవదర్పిత మనుచు సర్వానంద మయమై సచిత్తులు మిగిలించి<br>సర్వం జగమున మనము మిగుల్చునదేదో సర్వార్థం చెప్పునే చిటికెడు బూడిదయే....! |
| 98. | కనుకన్ కనువిప్పు కలిగితే..కనుకను కమలాకాంతు కరచరణములన్<br>కను కలిగినంత కలదేదో అంత చింతన్ వదలి కను వదలి సంతోషాన్వితాం తరంగుడవై<br>కదులుము శ్రీరంగని పదములకై నవతరంగమై....! |
| 99. | ఇంతకింత సిరి సౌఖ్యముల కోరిన కోర్కెల లేదనక - ఇచ్చినన్ సంతృప్తాంత రంగుడ వవుట కాంతునే<br>కాంతునన్నది నా కలగా ఇలను మిగులుట కాదే - కాంచగ లేవు, సంతృప్తి లేదా ఎన్ని కాసులిచ్చినన్..! |
| 100. | చిన్న పిల్లల పగిది చిల్లర ఏడుపు లేటికి సిగ్గుల పోదే చింతచెట్టు పగిది.. ఎదిగి ఎన్నేళ్ళొచ్చెన్<br>ఏళ్ళు ఏళ్ళొచ్చి, వేల ఏళ్ళొచ్చి కలుగునే నీకు సచ్చింత సంతృప్తుల్....! |
| 101. | పసివాడ వనుచు ఎంచి, పాపమటంచు దలచి, పదే పదే గొంతెమ్మల కోర్కెలు తీర్చన్....! |
| 102. | గొర్రెతోకై ఎదగని ఓ జ్ఞాని తెలియునా..నీకసలు ఏది పొంద వచ్చునో నీకై నే నిచ్చేది ఇచ్చినన్<br>ఇంక ఇవ్వవలసిన దేమిటో ..ఇచ్చిన వచ్చునదేమిటో కాంచగ లేవు....! |
| 103. | ఆశల నూరు పదులై కాంచగ లేవు నిను నీవు..సంతృప్తి అందలేవు భావంబు నైనను అందగ లేదు<br>భావించగ భగవంతుని పొందు పొందగ లేవు..మిడిమిడి జ్ఞానమున మసికాబోకు మంటల లోను.! |
| 104. | నిను నీవే కాంచగ లేని నీవు నన్నేమి కాంచ గలవు..<br>కాంచగలేని నీ కన్నులు కానగ లేవు ఏ జగజ్యోతులను....! |
| 105. | నీ కనుల కావరంబే నిలిచెను అడ్డంబై కానీ..జ్యోతుల్ మసక బారెనన చెల్లునా చెల్లని చిల్లికాని....! |
| 106. | కల్పాంతముల నుండి కన్నతల్లినై ఇంగితమున్న నీ కోర్కెల దీర్చితి కించిత్తు..సంతృప్తిగ మిగుల్చుకున్నదేది<br>ఇంతలు ఎంతలు నీకిచ్చినా ..తృప్తిలేని బ్రతుకు తొందరన ముగియుట మేలు....! |
| 107. | కామధేనువు నైన పిండగ పిండగ పాలు కారునే..నీ దాహం తీరేది కాదు,<br>రుధిర ధారలు అందెను పొదుగు..ఎదుగు బొదుగు లేని నీ కోర్కెల కంతంబు లేక పీల్చినన్<br>కామధేనువైన ప్రేమిచ్చు, ధేనువైన కాలెత్తి తన్నున్ తనయునైన....! |
| 108. | ఆక్షేపణ ఏమి అడిగిన అభ్యంతరహితుడైన ఆ భగవంతున్ కోర్కెలు<br>ఇవ్వలేదని కోతి పగిది కిచకిచ లాడెదవు కించిత్తు జ్ఞానమున్నదే....! |

| | |
|---|---|
| 109. | నీ సంక్షేమంబు కాంక్షించి అడుగడుగున అమర్చితి నీ వడగకుండనే<br>సరసి జనాభుని చేర ఒక్క క్షణం యోచించితివేమో చెప్పుమా....! |
| 110. | అడుగడుగు నీ అంతరాత్మను అష్ట సౌభాగ్యముల్ నీ ఇష్టమున ఇచ్చినన్<br>కట్టుక పోయెడివా వాపోయెడి నాడు కట్టుబడి యుండు కలి ధర్మములకున్....! |
| 111. | అవనిని ముంచగల కడలిని..అడుగడుగు ఏనాడైన చెలియలి కట్ట దాటనేర్చెనో<br>సంద్ర మంతా రంగరించి నీ కోర్కెల ఉగ్గుగా పోసినన్ నీ దాహం తీరునే....! |
| 112. | ఇచ్చినది నే ఇచ్చినది నీ కిచ్చినది సంతృప్తాంతరంగుడ వైతివేమి<br>చిటికెడు బూది అయినన్ చాలు తృప్తిగ, సంతృప్తిగ బ్రతుకున బ్రతుకున్....! |
| 113. | కనుకన్ కామివి గాక బ్రతుకుము మోక్షగామివై<br>మూడునాళ్ళ బ్రతుకున ముముక్షువై ముక్తికాంతను కనుమా....! |
| 114. | సాయిమాత చెప్పే..ఇదేమి గీతని కినిసి ఏడ్వకు సుమ్మా పాలిచ్చి<br>ప్రేమల రంగరించి పోసిన తల్లైనన్ దండించదే తనయుని మంచిగోరి....! |
| 115. | మించిన దేమున్నది మిణుకు, మిణుకుమని ఆశ మిగిలే ఉన్నది మింగుడు పడదు నీ తత్త్వం<br>ఇచ్చినది తిని సంతృప్తిగా బ్రతికి శ్రీరంగ పదము చేరు చాలు....! |
| 116. | రంగ, రంగ, శ్రీరంగ, నామ పానము గ్రోలు..చాలు ఇత్తు ముక్తిని మందార మకరందములు గ్రోలు<br>తేటివై నా నామ సుధా రసము మీ బోటులకున్..చేసినన్ చాలదే తరించగన్....! |

(5) (02-10; ముప్పైనాలుగవ రోజు)

| | |
|---|---|
| 117. | ఎవ్వడు ధన, ధార, పుత్రేషణ, త్రయంబుల అపేక్ష రహితుండై విహిత ధర్మముల<br>చరియించు నిర్లిప్తతన్ అతడే పోనాటికి నేటికీ మేటి కర్మసన్యాసి యనదగు....! |
| 118. | అద్దమ్మునై మకిలంటినచో తుడిచిన పోవు నిలుచు మీ మీరూపములు నిర్మలంబులై<br>మానసమున్ మమతలంటక నిర్వర్తించిన ధర్మములు కావా నీవో మానసిక యోగివి....! |
| 119. | హృదయారవిందమున కందర్పిత కంజ దళాయతాక్షున్ నేత్రాంచలంబుల<br>నారాయణ రూపము నిలిపి నిజకర్మల నిజవిధుల నిర్వర్తించినవాడే గుణ నిధిగ గణింతురే....! |
| 120. | కర్మల చేయుచు దాన ధర్మ దాతృత్వముల్ నెరపుచు పితృ కర్మముల విధి విధానమున<br>జరుపుచు మానసిక యతి అవుచు మరుజన్మలు లేక మాధవుని జేరనేర్చవే....! |
| 121. | కర్మము కర్మమనుచు రోదనలు చేయ కర్మము తరుగునే — సంబంధీకుల ఋణము తీర్చక ఉంటివేని<br>నీ రోదనల వారిని రోధింప చేసినందున రౌరవాది నరకాలను పడ మరుజన్మకు కారణంబౌదువే...! |
| 122. | మానవుని నమ్మిన మానని రోగరాగ భావద్వేషముల్ మాధవుని |

| | |
|---|---|
| | మానస మందు చేసిన పూజలు ఇంతై అంతై యోగఫలములు పండై వచ్చున్ |
| 123. | సుకృతమున్న జనించిన ఆదిగా జ్ఞానిని చేయ మార్గముల్ సుగమము చేతు నీ సుయోగంబునన్<br>ఇప్పటి బోధనల్ మరుజన్మకు సంస్కారంబులై శ్రీమన్నారాయణుని చేర్చగ సఫలత నందున్....! |
| 124. | పిల్లికి బిచ్చంపెట్టిన, నల్లిని చిటుక్కున చంపిన, పేనును ఆగ్రహించి చంపినా..<br>నమోదములౌ ! ఆ లోకమున నీవగు పాప పుణ్యముల్....! |
| 125. | నా లెక్కలు నీ లెక్కగా సేయ బోవేమి నే లెక్కకు తీసుకొందు, ఎక్కంబు నీవు మరచినను ఎక్కింతులే<br>నీ పాప పుణ్యములు నా లెక్కకు వచ్చున్ చెప్పెద ముక్కోటి<br>జగముల జీవులకున్ ముఖ్య పాఠములు నే విశ్వైకోపాధ్యాయుడనే....! |
| 126. | ఇప్పుడు చెప్పుమా కనులు తెరచి వినయంబుగా జ్ఞాన పరుడవై<br>యోగివి మరుజన్మ లేక చేయంగలవో....! |
| 127. | విషాద వలయముల గిరగిర త్రిప్పుచు తిరుగుచు సుడిగుండముల<br>విషయ వాసనల విలవిల లాడుతు మరు జన్మలకు అల్ప ప్రాణివై జనింతువా ....! |
| 128. | లేకన్ కాయమున్నంత వరకు కర్మములు ఫలాపేక్ష రహితుడవై<br>ధర్మగతులు తప్పక చేయుచు మదన మోహనుని మానస సరోవరంబందు నిలిపి<br>రాయంచ అవుచు పాపముల్ అంటనీక యుందువా....! |
| 129. | పుణ్యగతులు చేయు మార్గములు సుగమము చేయు..ఆ ఘనలీల శ్యాముడు ఘనంబుగా పునర్జన్మ లేకుండ<br>పురుషోత్తముని చేర్చు కర్మ సన్యాసి మానసిక యతి వైతివేని..<br>చేరుము ముకుందుని పాదారవిందముల చెంతన్....! |
| 130. | పుట్టిన నాడు పుణికి పుచ్చుకొన్న నీ బుద్ధుల్ ఆణిముత్యములై ముకుందుడు మెచ్చగా నిచ్చె<br>పెరిగిన నాడు నీ ఇచ్ఛలు పిచ్చి, పుచ్చకాయలై పెట్టెడి బుద్ధుల పెడదోవల పోకయుంటివేని<br>నను జేరుటకు అక్కరలేదు యజ్ఞ, యాగ, పుణ్య ఫలంబులు<br>నే చేయింతు నా చెంతకు రమ్ము నీ చింతలు లేక నిశ్చింతుడవు గమ్ము....! |
| 131. | నే ఆశ్రిత మందారుడ, ఆ మందర గిరి ధారుడ చిటికెన వేలిపై నిలపిన మందర గిరి పర్వతము వలె<br>పిలుపునివ్వ నిలుపుదు నా చిటికెన వేలిచ్చి, విష్ణుపద కైవల్యంబిత్తు నిష్కపటి మానసిక యతివైతివే..! |
| 132. | ఇంద్రియ భోగ లాలసలు అణంచక వద్దులే నిర్లిప్తతన సాగించుము<br>నీ ఇచ్ఛలు నీ కాయము మెచ్చన్ విషయ వాసనల్ మదికి అంటనీకు, మకిలి పట్టనీకు....! |
| 133. | అద్దంబు నీడ పగిది అద్దదులే నీ ఆత్మకు ఏది నీ ఇద్దరి నే నుంటి<br>ఇంతలు చెప్పితి వింత కాదిది వాంఛలు అణంచక లేవు నరుడా....! |
| 134. | నిజ విధులు కామితంబులు తీర్చ కొనుచు కాంచుము కమలానాథుని |

| | |
|---|---|
| | నీ కథ పుణ్యమున్న చేరదే కైలాసమునకు, కంచికి....! |
| 135. | ఆ కంచి కామాక్షమ్మ కామితములు ఇచ్చెద నీ కామనలు పెడధోవల పోకుండక<br>శివశివ యన చింతలు దీర్చెద నే కాశీ విశ్వనాథుండనే....! |
| 136. | హరి హరియన శ్రీ హరి అన వైకుంఠ ధామము చేర్చెద<br>అదే నీ నిజ సన్నిధానమనుచు శ్రీహరి పాద పద్మముల కీర్తనలు చేయవే....! |
| 137. | హర హర అన హరి హర అన రంగ శ్రీరంగ రంగ రంగా అన నీ బ్రతుకు రంగ రంగ వైభోగంబే....! |
| 138. | రారా ! రామ రా ! నా వైకుంఠ ధామా, ముకుంద, గోవింద, గోపాల, గో పరిపాల<br>అన నీ నాలుక రుచుల నవరుచుల పాసందొ నీ జీవితమే విందులుగ చేతు విన్నావా చిన్నా....! |
| 139. | అనగ ఎన్నెన్ని నామాలు ఎన్నంగ లేవు ఏ రీతిన పిలిచిన ఆ రీతిన పలికెద విపరీతపు రీతుల బోక<br>బ్రతుకున నీతియై నిలచితివేని రాతిని రామావతారమున<br>నాతిగ చేసిన పగిది చేతు నిను నే నారాయణునిగా....! |
| 140. | నాకున్ తెలియునులే ! మీ కోతులకున్ మతులు చాంచల్య మనుచు<br>ఈనాడే కాదు ఏనాడో తెలుసుకొంటిలే....! |
| 141. | యాతాయాతనల బ్రతుకు యాతనల రోతలు వచ్చుట లేదే చేయూత నిచ్చుచుంటి<br>కాదనక కాలదన్నుదు వేమి పుట్టెదవు వెనుకకు వెనుకకు మరలి క్రిమి కీటకాలవై....! |
| 142. | నీ బ్రతుకుకు బ్రతుకు దారి చెప్పితి కాలి మార్గముల కంటక మృగతృష్ణలు<br>గోముఖ వ్యాఘ్రముల్ ఉన్నవి చూడు అడుగడుగున నిను కబళించన్....! |
| 143. | అడుగు అడుగు ఆది నారాయణున్ అడిగి అడుగడుగు అర్థించి వేసారెద వేమి<br>మర్దించు మద, మాత్సర్య, వ్యామోహములు దాసోహం అంటివేని బ్రతుకు దరి కానగలేవు<br>భగవంతుని తలచిన, భక్తా ! దారి సుగమంబే కద....! |
| 144. | జరుగు ప్రతి అనర్ధమునకు కారణంబౌ నీ మానసంబు.. కష్ట, సుఖముల నొక్క పగిదిని చూచితి వేని<br>నిష్ఠాతుడవై ..సంక్లిష్ట పరిస్థితుల దాటి.. సదానంద రూపుడవుదువేని శ్రీరంగని చేరుటకు<br>పక్వమునకు వచ్చు నీ జీవిత పుణ్య ఫలము సాఫల్యము నొందన్....! |
| 145. | మనసు చంచలము కానీకు పరమానంద తత్త్వముల్ గట్టిగా పట్టదలచితివేని<br>ప్రతి జీవి అణువు తోచు నీకు పరమాత్మయై పరమాత్ముడు ఆనంద స్వరూపుడై చూచు జగతిన్ |
| 146. | యోగములేల మనసు సుయోగము చేర్చుట ఇదే సులభతర మార్గము కంటెన్<br>యోగము నీ కర్మ ఫల యాగము కంటె మిన్నన లేదు కనువిప్పి కంటే....! |
| 147. | రూప, స్పర్శ, శబ్ద, దుఃఖానంద తరంగములు నీ దేహమున కంటు, అంటవు నీకు అంటుసొంటులై నీవా<br>జీవాత్మవు నీ దేహము నీది కాదు, నిలిపిన మానస మందు |

| | |
|---|---|
| | మదన మోహన రూపమును మదిని ఆవరింప మన్మథ రూపుడు....! |
| 148. | పరమాత్మను నిలుపు మానసమందు సరికర్మలు ధర్మ గతులు గాక చేసితివేని<br>అవుదువు నీవు మానసిక యోగివి కావు నీవొక భోగివి భగవంతుని అండ ఉంటే....! |
| 149. | నువ్వేడ్చిన మనసేడ్చును అది నీ కనుకనుల దోషము కాని మనసుది కాదు<br>బ్రతుకు కష్టమని భావింతువేని జగతి కష్టతరమై త్రొచు నీ మనసునకున్....! |
| 150. | ఆనంద తరంగ తరంగిణివై ఆ అంభోధిని చేర తురంగమై పద విన్యాసముల్<br>శ్రీరంగ పదములు చేర పయనింతువేని బ్రహ్మాండమంత ఆ బ్రహ్మ త్రొచు నీ మానసము నందున్....! |
| 151. | మిము గట్టు దాటించు మీ జన్మను దాటించు జీవిత నావే చాంచల్య మంద నీకు నీ మానసముల్<br>నీ మదియెంతో జగమంత దోచు అనుక్షణమున్ మానసమున్ ఉంచు ఆ మానస సరోవరము పగిది<br>లోభ, మోహ, మద, మాత్సర్యములను రాళ్లను వేయక చూచితి వేని<br>నిష్కళంకముగా సుయోగివై యాగము సఫలత చెందున్....! |
| 152. | యాగము నీ మానసిక యాగమున జారి భువిన పడ దిగులు చెందకు మరు జన్మ మందైనన్<br>సఫలత గుణ సుశ్రీ సౌభాగ్యములు కల ఇంట జన్మించి<br>పునర్యాగము సఫలత చేతురు సుకృత మూరకే పోదులే....! |
| 153. | యోగ పట్టములు నీకేటికి నే చేర్చెద నీ సుకృత ఫలంబున భ్రష్టత నొదవిన<br>నీ యాగ యోగముల్ ఉపద్రష్టగ చేసి ఇత్తు మోక్ష సంప్రాప్తులను మరుజన్మ కైన....! |
| 154. | మొదలు, తుది లేని ఆ మరుజన్మ కొత్తువో మరల మరల<br>జనన మరణముల చెంత నుండుదువో ఎన్నిక నీది భక్త వివరించి చెప్తున్న....! |
| 155. | సాయిమాతనై చెప్పిన సూక్తులు - గీతామృత భోధనల్ భవంబు దాటించు దివ్య దీపికలై.....! |

(6) (03-10; ముప్పై అయిదవ రోజు)

| | |
|---|---|
| 156. | అనంతమైన సాగరం బెదురుగ నున్నన్ దాహంబైన చుక్కనీరు త్రాక అక్కరకు రాదు జ్ఞానఅలలు<br>అలలు భక్తి తరంగముల్ ఉరకలు వేయ పరుగు తీసినన్ అజ్ఞానికి అంటక బోవు జ్ఞాన రీతులు....! |
| 157. | ముక్తుండు కానేరని నరునికి మురికి గుంటల నీరంటునే గాని<br>ఆ జ్ఞానాంబుధి నీరంటదు ఓ చుక్కైనన్ నవవిధ ముక్తి మార్గములు నన్నందు కొనంగ<br>నే చెప్పిన యోగములు చెప్పక చెప్పిన యాగముల్, సుయోగముల్ అంటెనా సుంతైనన్.....! |
| 158. | భోగముల్, రోగముల్, దారపుత్రేషణ మోహములు, సుఖ, సౌఖ్యంబులు<br>దుఃఖ చరితలై నిను పడదొక్కక రొచ్చునే — మెచ్చెదవే పో రొచ్చు గుంటలన్....! |
| 159. | నీ కెక్కడి భక్తి సుందర మార్గతర ఆనంద శ్రేణులంటు సుదర్శనుని చేరు యోగములు<br>అదృష్టములు నీకంటు సుబుద్ధివైనన్ సుమార్గములు నీకంటు యోగముంటే కనంగా |

| | |
|---|---|
| | ఏనాడో నేర్చెడి వాడవే నిజముగ కంటే.....! |
| 160. | బుద్ధిని పోనీకు బురద గుంటలకై పావన గంగకై పది తరములైన పరమ తపస్విపై<br>మునగంగ ముముక్షువై ముక్తింగోరిన నీ నరజన్మ నారాయణుని చేరి తరించు మార్గమా....! |
| 161. | ముదిమిని కనలేవు ముంచుక వచ్చు రోగములు ముప్పిరి గొన బాధల్<br>ముకుందున్ క్షణమైన నిల్పగ లేవు ముందు ముందు శ్రీరంగని తలచు కాలమున్నదనుచు....! |
| 162. | గడచిన నొక క్షణమైనన్ గడపగ రాదు ముందు గడిచెడి క్షణములనైన కడుగడు గడ్డున పడనీకు<br>అడుగడుగున అంతరాత్మను అర్థించి అడుగేసిన ఆత్మజ్ఞానివై ఆదినారాయణుని అందగలవే.....! |
| 163. | పుట్టిన క్షణమునుండే ఉండే మృత్యువు నిను మింగ పొంచి ఉండుట ఖాయం : గడుచు ప్రతి క్షణములను<br>గణించు మృత్యువు; హరించు నీ ఆయువుకై అప్పిచ్చినవాని పగిది వెన్నంటుండు నీకై....! |
| 164. | నీవు మరచినన్ కాలం కబళించునే కాని చూపునా కనికరము ఓ కన్నా, నీవు వింటే....! |
| 165. | ఇంద్రియ సుఖముల కేడ్చెదవు అవి రొచ్చుగుంటలై, నీ కాయంబందున్న ఆత్మకు మకిలంటించు గాని<br>ఏ క్షణమునం దిచ్చు సుఖానుభవము చెప్పుమా  కోరదు ఏ జ్ఞాని ఇంద్రియ సుఖఃములు....! |
| 166. | నిశ్చలమై నిత్యసత్యమై నిజమైన సుఖఃములు ఆ ఇందిరా రమణుడిచ్చు<br>నిజమిది నమ్మి శరణాగతి చేయుము ఆత్మ జ్ఞానివై నీవు....! |
| 167. | ఆ పరంధాముని అందుకొన పరితపించెదవేమి ఇత్తు ఆత్మసాక్షాత్కారము నీ హృదయమందే<br>నీ జిహ్వన్ నారాయణ నామామృతము చిలికిన ఓ చుక్కైనన్ విలసిల్లు నీ చెంత చిదానందమూర్తియై! |
| 168. | సదా నీతో ఉంటూ, తింటూ నీ హృదయమందు నివసించుచు యోగక్షేమములు కాంచుచు<br>నీ వెంటుండి నీ కంట కనిపించక దొంగాట ఆడు చిన్ని కృష్ణుని ఓ పట్టు పట్టుమా......! |
| 169. | పడి పోయెదవేల పది దారులన్ ఆత్మ యందు పరమాత్మను అందగా, నేర్చిన ఏడుపేదో<br>ఏడ్చిన అనర్థమైన నీ జన్మకు అర్థము కలిపింప అందే ప్రత్యక్షమౌదు....! |
| 170. | వితరణ కలిగిన ఏడుపుల ఏడ్చినన్ వైతరణిని దాటింతు నావనై<br>నీ జీవిత నౌక ఆవలి ఒడ్డున ఆది నారాయణుని కూడగ....! |
| 171. | నను పట్టగ లేవు ఏ కోవెలలోనైన, పట్టుము పరమాత్మన్<br>ఓ పట్టుపట్టి మానస మందున పదిలము పరిచెదవేమి....! |
| 172. | చెట్టున్, పుట్టన్ మొక్కంగ నేటికి మొక్కవోని నీ విశ్వాసం ఉంచిన నేనుందు నీ శ్వాసంబులో....! |
| 173. | నీలో ఉంటున్, నీకు కనిపించని ఆ పరమాత్మన్ అంతర్లీనుండ నైన<br>నను పట్టను — పట్టుము ఓ పట్టు.... పది చోట్ల వెదకగ ఏల....? |
| 174. | గాలియు చొరని ప్రదేశముల వెలుగు నిశ్చల దీప కళికల కామితములందు<br>కాంక్షలు వీడి నిశ్చలమతివై నిలుపుము నీ మదిన ఆ నిరంజనుని....! |

| | |
|---|---|
| 175. | కనులు మూసి ధ్యానించినను నీ ధ్యానానందమూర్తినై నీకు పరమస్ఫూర్తి నిచ్చి<br>నీ స్మరణము, స్ఫురణము, నీ శృతి, లయ సర్వము శ్రీశిరిడి సాయి నిలయమై వర్ధిల్లదా....! |
| 176. | సమతామూర్తి మమతల మాత శ్రీసచ్చిదానంద సద్గురువు సాయి పరమేశుడు తన సన్నిధికి<br>చేర్ప ముంగిటకు వచ్చి ముక్కోటి దేవతలు గుణ రూపంబుల్ మొక్కంబోని<br>మానవతా మూర్తి రూపియై ప్రతిక్షణము నీకై వేచి యుండరే.....! |
| 177. | నీవు తలచిన కరుగడే ఎంత పాప కర్ముడవైనన్ పాప రహితుడ చేయ<br>ఆర్తిగా పిలచిన పలుకడా ఈ సాయి, కాదు కసాయి.....! |
| 178. | ఏ రీతిన తనయులు ప్రయోజకు లవుట తల్లికిన్, ఆనంద తరంగముల తనయులు<br>తననూప ఉక్కిరి బిక్కిరియై కలగవా పులకింత తలపులు....! |
| 179. | కరుణా మూర్తినై సాయిమాత నై మరచిన మీ మానవత్వపు విలువలు పెంచి<br>మది మథించి, మథించి మట్టినంటిన మాణిక్యమున మంచిని నేర్పి, మాధవున్ చేర్తు.....! |
| 180. | అన్నపు మెతుకుల కేడ్చి, బెల్లపు ముక్కల కేడ్చి, ఆలికిన్ పెట్టగ నేడ్చి, పిల్లలను కొట్టగ నేడ్చి,<br>అర్థము లేని ఏడుపుల వ్యర్థము చేయకు కాలము ఆ ఏడుపులైనన్ ఆదినారాయణుం గన నేడ్చినన్<br>నీ ఏడుపు ఆలించి, లాలించి కల్పింపబోదు నే సద్గతులు నీకున్....! |
| 181. | స్థిత మతివై బ్రతుకు భగవంతు డిచ్చిన స్థితి ఏదనుచున్<br>హర్షశోకంబులు నొక పగిదిన్ చూచెడి స్థితి అందెదవేని అందెదవులే ఆశ్రిత మందారున్....! |
| 182. | నోములు, వ్రతములు, జపములు, తపములు, చేయగ నేల చేయుము నీ కర్మలు<br>అనాసక్త హృదయుండవై ఆ శక్తిని భగవంతునిపై మానస స్థితినంద నీ మతి శ్రీపతి చెంతన్ చేర్చున్....! |
| 183. | వేషములు ధరించి ఇంద్రియములు కర్మలు చేయనీయక కట్టడి చేసి<br>కానల కేగినన్ కరుగునా నీ పాప కర్మములు....! |
| 184. | నిలిపిన నీ ధర్మములు ఇహమున పరమున్ చేర్చంగ లేవు<br>నిరాసక్తిగ నీ ధర్మ కర్మముల్ నిర్వర్తించిన నిను నే చేర్తు ఆ పరమానందుని....! |
| 185. | కొండ, కోన, కానలన్, కోవెల నన్ను వెదకనేల సదా నీ హృదయాంతర వర్తినై నీలో నే దాగి యున్న....! |
| 186. | జ్ఞానోదయము అందినన్ ఆ నందనందనున్ ఆనందమూర్తిని<br>నీ మానస మందే అందు బృందావనిగా ఆనంద గోపాల మూర్తిని....! |
| 187. | కోర్కెల కోపములు అడుగంట అణగ ద్రొక్క అడుగడుగున ఆదివిష్ణుని దర్శించ దగ్గరి మార్గమా....! |
| 188. | అవనంత ఆనంద బ్రహ్మమై అడుగడుగున అనిపించు<br>సచ్చిదానంద మూర్తి నీ హృదయాంతరవర్తి పత్రీ పురీశుడే....! |
| 189. | ఏ భావంబునైనన్ నీ మానస స్థితి అంది తోపించు అవని |

| | |
|---|---|
| | సదా ఆనంద మూర్తిని బోలినావేని ఇహము, పరమంతను కాంచుము....! |
| 190. | కాంచగలేని తరుణము ఆ శ్రీ కాంతుని తలచితివేమి<br>నీ పదమును పట్టి ఆ పరంధామును చేర్చు పదగామియై....! |
| 191. | అల ఆ ద్రౌపది, రాజ్య వైభవముల్ విడనాడి విధికి తలవంచి కాననమునన్ కాపురమున్న వేళ<br>దుర్వాసు డేతెంచి, శిష్య సమేతముగ అతిథుల నాదరించమని అడిగిన వేళ కడిగిన<br>అక్షయ పాత్ర నుంచి కన్నీరుంచి తలచి మదిని శ్రీ కృష్ణున్....! |
| 192. | అతడా మహా తపస్సంపన్న శాలి, కోపమా నెపమెన్నకనే వచ్చు<br>ఏ పగిదిన్ అతిథులకున్, వండి వార్చంగ నేర్చు ఏ స్థితి నుంటిన్ ....! |
| 193. | వరంబున వచ్చిన అక్షయ పాత్ర ఒక్క పరినైన నిండు పంచ భక్ష్య భోజ్యముల్ వేలమందికైన<br>నా యోగమేమో అది వాడితి నిపుడే దుర్వాసముని శాపాగ్ని జ్వాలలన్<br>కోపాగ్ని కీలలన్ మిడతల వలె అగ్ని మాడెదవేమో....! |
| 194. | ఆర్తత్రాణ పరాయణా, పరాత్పర, పరమానంద స్వరూప, నా స్థితిని కాంచవే నీకన్నన్<br>ఓ వెన్నెల దిన్న కన్నా ! నా అన్నా ! నాకు దిక్కెవరు కాంచవే....!<br>అనుచు ప్రార్థించిన అవ్వేళలన్ కడిగిన పాత్ర వెదికి కతికిన మెతుకొక్కటి మిగలగన్<br>మ్రింగితి సదా నా భక్తుల గావనెంచి కాంచుము నుందును ఏ లోకము నైనన్....! |
| 195. | పదునాలుగు భువనంబులు నా బుజ్జి బొజ్జ నుండ నిక్కముగా నొక్క మెతుకొకటి ఓ పక్కకు వచ్చునే<br>భక్తిని నిండ నా భక్తుల బంగారు కొండ నేనుండ నీ అండగ బ్రహ్మాండమైనన్ నిను మింగ నేర్చునే....! |
| 196. | భక్తిని అన్నా..దిక్కెవరన్నా అని నోరార పిలిచినందుకే ఆ మెతుకును<br>పరబ్రహ్మార్పణమస్తు అనుచు తృప్తిగ నేనన సర్వజీవుల బొజ్జలు నిండి సంతృప్తిగన్....! |
| 197. | నాడా దుర్వాసుడును పంచ భక్ష్య ఫల రుచ్యరుచుల వాసనల్ నాసికాగ్రమున<br>ఆస్వాదించ బొజ్జలు నిండి శిష్యసమేతుడై మరి ఆరగించ అరంగుళమైన స్థలము కలదే....! |
| 198. | కారణమెంచి శాపము నివ్వ వచ్చిన ఆ దుర్వాసుడు పలాయన మంత్రము పఠించనేమో<br>పరిగెత్తుక పోయె ఇచ్చిన మాట తప్పి, ఇంకెక్కడి అతిథులు<br>అతిథి మర్యాదలు అంతర్హితులు అయిరిపో....! |
| 199. | ఏ కాలమైనను, ఏ ఘడియ లైనన్, ఏ లోకంబైనన్.. రాగ, ద్వేష, భయ, క్రోధ, మోహ, లోభంబులు<br>ఉదగంగ చేసితివేని తపస్సులకున్ తలదన్నెడి తాపసుడవై తరియింతువుపో....! |
| 200. | నా తరక తరాయత నేత్రంబది, ఆసక్తుడవైన వేళ నాదగు చిత్ర పటంబుపై నీ దృష్టిన్ నిలిపి,<br>"శక్తి నీవు సాయన్నా దిక్కులేరెవరు" అని వేడిన ఏ వేళలన్ ఏ రూపునన్ పిల్చిన కొల్చిన<br>శక్తినివ్వ సమర్థుడగు శ్రీసాయినాథుండనై....! |

| | |
|---|---|
| 201. | నను పిలువు నరసింహునిగా నైనను శరణిత్తు — అంతః శత్రువుల పరిమార్చెదను<br>మారుతిగా ప్రార్థింతువేని మన్నించి ఆ రూపెత్తెదన్ .. గణపతిగా వినుతింతువే.. కనిపింతు గణనాథుడనై,<br>తారక నామ రామా.. అని తలచిన సాక్షాత్కరింతు తక్షణమే కోదండ రాముండనై....! |
| 202. | వేయేల, వేయి రూపుల దర్శనమిత్తు.. నీ మది నేది కాంక్షింతువో ఆ రూపున కృష్ణ పరమాత్మన్<br>శిరిడిసాయి నాథుండన్ అడుగడుగున నీయండ నేనున్న.అనాథనాథుండ నీ కరము నే వదలుదునే నా భక్త<br>బంగారుకొండ....! |
| 203. | ఏ సుయోగ బలముండెనో మీకున్, ఆ వైకుంఠము వదలి ..ఈ శుంఠల శుద్ధ పరమాత్ముల చేయ శిరిడిలో<br>అలరారితి అందుకో అదృష్ట అవకాశంబులన్....! |

ॐ ॐ ॐ